# విద్యార్థులకు బహుమతుల అందజేత

**రేపల్లె, న్యూస్‌టుడే:** రేపల్లె ఎంసీఏ మందిరంలో డాక్టర్ నాయుడమ్మ కంప్యూటర్ విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. ఎమ్మెస్ ఆఫీస్‌లో ప్రథమ బహుమతిని ఎం.యమున, ద్వితీయ బహుమతిని పి.నిఖిల్, తృతీయ బహుమతిని ఎం.కేదారేశ్వరి కైవసం చేసుకున్నారు. అంతర్జాలం విభాగంలో ఎస్.నాగనీలిమ విజేతగా నిలిచినట్లు కోర్సు కన్వీనర్ జి.హనుమంతరావు, ఇన్‌ఛార్జి ఎ.సురేంద్రబాబు తెలిపారు. బహుమతులను ఎంసీఏ ఉపాధ్యక్షులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు అందజేసారు. ఆరవ బ్యాచ్ నవంబరు ఒకటి నుంచి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.




**ఎంసీఏ ప్రతినిధి డాక్టర్ ప్రకాశరావు నుంచి ప్రథమ బహుమతి అందుకుంటున్న యమున**